# ముగిసిన అల్లు అర్జున్ విచారణ

డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని, అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఈ రోజు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణ సందర్భంగా అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించినట్టు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు పోలీసులు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు.

పోలీసుల విచారణలో అల్లు అర్జున్ ఎమోషనల్

హైదరాబాద్‌లోని సంధ్యాథియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసి మరుసటి రోజు విడుదల చేశారు. అయితే ఈ కేసులో పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. మరోసారి అల్లు అర్జున్‌ను ఇవాళ(మంగళవారం) విచారించారు. ఈ విచారణలో అల్లు అర్జున్‌పై పోలీసులు ప్రశ్నలవర్షం కురిపించారు. పోలీసుల విచారణలో ఓ వీడియో చూసి అల్లు అర్జున్ ఎమోషనల్ అయ్యారని తెలుస్తోంది. మూడు గంటల 35 నిమిషాలు అల్లు అర్జున్‌ని పోలీసులు విచారించారు. సంధ్యా థియేటర్ ఘటనపై పోలీసులు తయారు చేసిన వీడియో చూసి కొంత భావొద్వేగానికి అల్లు అర్జున్ లోనయ్యారని సమాచారం. పోలీస్ ప్రశ్నలకు అల్లు అర్జున్ సమాధానం చెప్పారు. కొన్ని ప్రశ్నలకు తనకు తెలియదని.. థియేటర్ లోపల చీకటిగా ఉన్ననందున అర్థం కాలేదని సమాధానమిచ్చారని తెలుస్తోంది. తన వల్ల కొన్ని మిస్టేక్స్ జరిగినట్లు అల్లు అర్జున్ ఒప్పుకున్నారని సమాచారం మళ్లీ విచారణకు పిలిస్తే ఎప్పుడైనా హాజరు అవుతానని అల్లు అర్జున్. చెప్పారు. పూర్తి విచారణను పోలీసులు వీడియో రికార్డ్ చేశారు. విచారణ సమయంలో కేవలం మూడు సార్లు మాత్రమే అల్లు అర్జున్ వాటర్ తాగారు. తన వాహనంలో ఉన్న బిస్కెట్స్, డ్రై ఫ్రూట్స్, తిని అల్లు అర్జున్ టీ తాగారని సమాచారం.

కాగా.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ ముగిసింది. మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు.

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు పోలీసులు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన వీడియోలు, సీసీ ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నిందితుల లిస్ట్ ఇదే..

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నిందితుల వివరాలను పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై ఎవరిపై ఎలాంటి కేసులు పెట్టారు అనే వివరాలు ప్రకటించారు. సంధ్య థియేటర్ తొక్కీసలాట ఘటనలో ఏ1గా థియేటర్ ఓనర్ అగమాటి పెదరామిరెడ్డి పేరును చేర్చారు చిక్కడపల్లి పోలీసులు. ఏ2 గా థియేటర్ ఓనర్ అగమాటి చిన్న రామిరెడ్డి పేరును చేర్చారు. మిగతా వివరాలను కూడా కింద పేర్కొనడం జరిగింది.
సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నిందితులు..

1 అగమాటి పెదరామిరెడ్డి.. థియేటర్ ఓనర్. 2 అగమాటి చిన్నరామిరెడ్డి.. థియేటర్ ఓనర్.
3 ఎం. సందీప్ (పార్ట్‌నర్). 4 సుమిత్ (పార్ట్‌నర్). 5 అగమాటి వినయ్ (పార్ట్‌నర్). 6 అశుతోశ్‌రెడ్డి (పార్ట్‌నర్). 7 రేణుకాదేవి (పార్ట్‌నర్). 8 అరుణారెడ్డి (పార్ట్‌నర్). 9 నాగరాజు (మేనేజర్). 10 విజయ్‌చందర్, లోయర్ బాల్కనీ ఇన్‌చార్జ్. 11 అల్లు అర్జున్, పుష్ప హీరో. 12 సంతోశ్, అల్లు అర్జున్ పీఏ. 13 శరత్‌బన్నీ, అల్లు అర్జున్ మేనేజర్. 14 రమేశ్, సెక్యూరిటీ టీమ్. 15 రాజు, సెక్యూరిటీ టీమ్. 16 వినయ్ కుమార్, ఫ్యాన్స్ అసోసియేషన్. 17 ఫర్వేజ్, బాడీగార్డ్. 18 మైత్రీ మూవీస్ ప్రొడ్యూసర్స్.
ఏ1 – ఏ8 వరకు సంధ్యా థియేటర్ యాజమాన్యం, మేనేజర్.
ఏ 9 – ఏ10 సెక్యూరిటీ సిబ్బంది సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్, ఫ్లోర్ ఇన్చార్జి.
ఏ11 గా అల్లు అర్జున్ ను ఇప్పటికే చేర్చిన పోలీసులు.
ఏ 12 – ఏ17 బౌన్సర్లు, అల్లు అర్జున్ సెక్యూరిటీ సిబ్బంది.
ఏ18 గా మైత్రి మువిమేకర్స్‌ను చేర్చారు పోలీసులు.



# ఆ విషయంలో కేంద్రం వైఖరీ ఏంటీ..

ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, కూనంనేని సాంబశివరావు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. చాలా మంది సిద్ధాంతాలు చెబుతారు... కానీ పాటించే వారు మాత్రం కొద్దిమందే ఉంటారని తెలిపారు. అలాంటి వారిలో యాదవరెడ్డి ఒకరని.. ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని పాటించే వ్యక్తి అని కొనియాడారు. సురవరం లాంటి నేతలు హార్డ్‌కోర్ కమ్యూనిస్టులు అయితే... జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి లాంటి నేతలు సాఫ్ట్‌కోర్ కమ్యూనిస్టులు అని గుర్తుచేశారు. దేశంలో పేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు వారు కాంగ్రెస్ పార్టీలో పని చేశారని ఉద్ఘాటించారు. పదవుల కోసం కాకుండా... సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారు పని చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
తెలంగాణ ఆవశ్యకతలో యాదవరెడ్డి కృషి ..

"తెలంగాణ ఉద్యమంలోనూ యాదవరెడ్డి కృషి ఎంతో ఉంది. తెలంగాణ కోసం తెర వెనుక కృషి చేసిన వారిలో ఆయన ఒకరు. తెలంగాణ కోసం సోనియాగాంధీ చర్చించిన సమయంలో ఆయన కూడా తెలంగాణ ఆవశ్యకతను వివరించారు. తెలంగాణ బిల్లును ఆమోదించడంలో జైపాల్ రెడ్డితో పాటు యాదవ రెడ్డి తన బాధ్యత నిర్వహించారు. ముల్కీ- నాన్ ముల్కీ నుంచి, తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు సంపూర్ణ వివరాలతో ఒక పుస్తకాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాలకు తెలంగాణ ఉద్యమ పరిణామ క్రమాలను వివరిస్తూ తెలంగాణ ఉద్యమం చరిత్రను పుస్తక రూపంలో తీసుకురావాలని కోరుతున్నా. ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన వారి గురించి కూడా ఆ పుస్తకంలో వివరించాల్సిన అవసరం ఉంది. అలాంటి పుస్తకాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.
"2014 తర్వాత దాదాపు 2వేల నుంచి 4వేల చదరపు కి.మీ వరకు భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంది. ఈ విషయంపై చర్చించేందుకు కేంద్రప్రభుత్వానికి ధైర్యం లేదు.. చర్చించే వారు అసలే లేరు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు కారణం అక్కడ అధునాతన ఆయుధాలు ఉండటమే. ఖనిజ సంపదను దోచుకోవడానికి కార్పొరేట్ సంస్థలు అక్కడ అంతర్యుద్ధాన్ని ప్రోత్సహిస్తున్నాయి. మన దేశంలో రెండు గిరిజన జాతులు ఎదురుపడితే అధునాతన ఆయుధాలతో ఊచకోత కోసుకునే పరిస్థితి ఏర్పడింది. భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలేవా?... తలచుకుంటే అక్కడి ఆయుధాలను సీజ్ చేయలేరా? దేశంలో నెలకొన్న భయానక వాతావరణంపై కేంద్ర ప్రభుత్వం చర్చించాల్సిన అవసరం ఉంది.. దేశంలో జరుగుతున్న అప్రకటిత యుద్ధంపై కూడా చర్చ జరగాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రేవతి కుటుంబానికి అండగా ఉంటాం

కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను ఆయన మంగవారం పరామర్శించారు. అనంతరం శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఆ తర్వాత దిల్ రాజ్ విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతురాలు రేవతి భర్త భాస్కర్‌కు సినిమా పరిశ్రమలో శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోరామని చెప్పారు. మరో రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డిని తాము కలిస్తామన్నారు.

ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇండస్ట్రీ అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేస్తామని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి ఎఫ్‌డీసీ చైర్మన్‌గా బాధ్యత తీసుకుంటానని దిల్ రాజు స్పష్టం చేశారు. అల్లు అర్జున్ సహా ఇండస్ట్రీ పెద్దలను సైతం కలుస్తానన్నారు. సినిమా ఇండస్ట్రీ, ప్రభుత్వం మధ్య సమన్వయం కోసం కృషి చేస్తానని దిల్ రాజు ఈ సందర్భంగా ప్రకటించారు.

ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక హీరోహీరోయిన్లుగా నటించిన పుష్పా 2 చిత్రం డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే ఈ చిత్రం ప్రీ రిలీజ్ డిసెంబర్ 4వ తేదీ రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద నున్న సంధ్య థియేటర్‌లో ప్రదర్శించారు. ఈ చిత్రాన్ని వీక్షించేందుకు హీరోహీరోయిన్లు థియేటర్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో రేవతి మరణించారు. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్‌తోపాటు సినిమా థియేటర్ యాజమాన్యంపై సైతం పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం అల్లు అర్జున్ జైలుకు తరలించారు. దీంతో కోర్టును ఆశ్రయించడంతో.. హీరో అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు అయింది.
అనంతరం ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై అల్లు అర్జున్ మాట్లాడారు. దాంతో సినిమా థియేటర్‌కు అల్లు అర్జున్ వచ్చిన సమయానికి సంబంధించిన సీసీ కెమెరాల ఫుటేజ్‌లను విడుదల చేసి.. ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు సైతం స్పందించారు.
మరోవైపు మరోసారి విచారణ కోసం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీంతో మంగవారం ఉదయం చిక్కడపల్లి పోలీసుల ఎదుట అల్లు అర్జున్ విచారణకు హాజరయ్యారు. ఆ క్రమంలో దాదాపు మూడు గంటల పాటు అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు. అలాంటి వేళ ఈ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని ఫిలిం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు స్పష్టం చేశారు.

# అల్లు అర్జున్ వెనుక ఓ శక్తి ఉంది..

గాక.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సమసిపోయిందనుకున్న వ్యవహారం.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో మరింత రచ్చ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం నాడు చిక్కడపల్లి పోలీసులు.. హీరో అల్లు అర్జున్‌ను పీఎస్‌కు పిలిచి మరీ విచారించారు.

విచారణ ముగిసిన తరువాత.. అడ్వకేట్ పాదూరి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం పెట్టి మరీ తీవ్ర ఆరోపణలు చేశారు. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కొందరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. అల్లు అర్జున వెనుక ఓ శక్తి ఉందన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ సర్కార్‌ను కూల్చడానికి పెద్ద ప్లాన్ వేశారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తాము అనుకున్న పనిని చేయాలనుకుంటున్నాయని ఆరోపిపంచారాయన. అల్లు అరవింద్ ఫ్యామిలీని కాపాడటానికి ప్రతిపక్షాలు ఉన్నాయని.. పక్క రాష్ట్రాల నుంచి సైతం అల్లు అర్జున్‌కు మద్దతిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమేనని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరికి అండగా నిలిచిన వారే నిజమైన తెలంగాణ వాదులు అని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీ పక్షాన నిలబడిన వారు తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారంటూ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తనపై ఎలాంటి కేసులు పెట్టినా ఎదుర్కొంటానని ప్రకటించారాయన.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**హైదరాబాద్, డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**

దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం నాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరబాద్ కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు.

అంబేద్కర్‌పై ద్వేషం బయటపడింది: కొప్పుల రాజు
ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు.

అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి: భట్టి
మరోవైపు ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమీషాపై చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

# క్రైస్తవ బంధువులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు: సీఎం రేవంత్

%క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు నేటికీ ప్రపంచంలో మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.
అన్ని మతాల సారాంశం మానవత్వమని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవ వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకోవాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శమని అన్నారు.
ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. క్రైస్తవ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం: డిప్యుటీ సీఎం భట్టి

క్రిస్‌మస్ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు డిప్యూటీ సీఎం భట్టి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు.

సమస్త మానవాళికి ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని పంచే యేసుక్రీస్తు మార్గం అందరికీ అనుకూలమైనదన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమని, ఆయన ఎంచుకున్న మార్గమే అందరికీ దిక్సూచి అని, ప్రతిఒక్కరూ శాంతి, సహనం, కరుణతో ఉండాలని బోధించిన జీసస్ మాటలే నిత్యం నడవాల్సిన మార్గమన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి

అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రపంచంలోనే భారత దేశం అత్యున్నత విలువలు కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం ఉందని అన్నారు. ఈ స్వాతంత్ర్య భారత దేశంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోమ్ మంత్రి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని తెలిపారు.
మరోవైపు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రపంచ దేశంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం.. భారత దేశం అన్నారు. దేశంలో అన్ని కులాలు, మతాలు అన్న దమ్ముళ్లా కలిసి ఉంటున్నామని తెలిపారు. అమిత్ షా వ్యాఖ్యలు భారత దేశాన్ని కించపరిచేలా మాట్లాడారని అన్నారు. బీజేపీ పార్టీ ఆలోచించుకోవాలి, అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. భారత దేశానికి, జాతికి నిరసన తెలియజేయాలని ర్యాలీ నిర్వహించామన్నారు.



# సంక్రాంతి వరకు.. 4లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... 80 లక్షల మంది ఇందిరమ్మఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ యాప్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తామని అన్నారు. ఇందిరమ్మఇళ్ల కోసం ప్రత్యేక డిజైన్ అంటూ ప్రభుత్వం ఏం నిర్ణయించలేదని చెప్పారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు నిర్మించుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు.

రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

టోల్ ఫ్రీ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెబ్ సైట్‌లో నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్టీల్, సిమెంట్, ఇసుకపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. ఇళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కేసీఆర్ ప్రభుత్వానికి లేదని అన్నారు. పేదవాడు అయితే పింక్ షర్ట్ వేసుకున్నా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకంగా ఉండేందుకు విజిలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతి రద్దు చేయాలి...

**రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు .. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క**








**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)**

బాబా సాహెబ్ అంబేద్కర్ పై హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన నిరసన ర్యాలీని ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ..భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతి రద్దు చేయాలి ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ మన కలుగుతుంది అంటే అందుకు రాజ్యాంగం, దానిని రూపొందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ మూల కారణం రాజ్యాంగం అంటే ఏ కొద్ది మంది దళితులు బలహీనవర్గాలు పేదవారికి సంబంధించినది కాదు ప్రతి ఒక్కరి కి సంబంధించినది ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు, మహిళలకు ఆస్తిలో హక్కు, ఈ దేశ వనరులు, సంపద సమానంగా పంచబడాలని రాజ్యాంగం చెప్పింది. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు రాజ్యాంగాన్ని బలహీనపరచాలని బిజెపి భావిస్తుంది. ఈ అంశాన్ని గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారు.. ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతి రద్దు చేయాలి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన ర్యాలీ అనంతరం మీడియాతో మాట్లాడారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అందుకు అనుగుణంగా పాలన అందించనటువంటి ఏ ప్రభుత్వ నైనా ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గుర్తించదు అని తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు అన్ని జిల్లాల్లో నిరసన ర్యాలీలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్యంగా దేశంగా మన గ లుగుతుంది అంటే అందుకు రాజ్యాంగం దానిని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి కారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆ మేధావి కృషిని గుర్తించి అందరూ నివాళులు అర్పిస్తున్నాయని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ పార్లమెంటులో పది సార్లు అంబేద్కర్.. అంబేద్కర్ అని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అవమానపరిచారని.. ఆయన వ్యాఖ్యల తో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పై ప్రేమ ఉన్నవాళ్లంతా బాధపడుతున్నారని అన్నారు. రాజ్యాంగం అంటే ఏ కొద్దిమంది దళితులో, పేదవారు, బలహీనవర్గాలు, గిరిజనులకు సంబంధించినది కాదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి సంబంధించిందని అన్నారు.

ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత రాజ్యాంగానిది, దానిని రూపొందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దని తెలిపారు. దేశ జనాభాలో సగం ఉన్న మహిళలకు ఆస్తిలో వాటాహక్కు, ఈ దేశ సంపద వనరులపై దేశ ప్రజలకు హక్కు, సమానంగా పంచబడాలన్న పిలుపు, ఎవరికి ఇష్టమైన మతాన్ని వారు ఆచరించి పూజలు చేసుకునే హక్కు భారత రాజ్యాంగం ద్వారానే సంక్రమించాయని తెలిపారు. ఇంత గొప్ప రాజ్యాంగానికి విరుద్ధంగా.. దానిని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలపాలన్న ఆలోచనలో భాగంగా నేడు నిరసన ర్యాలీ చేపట్టి జిల్లా కలెక్టర్ ద్వారా మా సందేశాన్ని భారత ప్రభుత్వానికి అందజేస్తున్నట్టు తెలిపారు. రాజ్యాంగాన్ని బలహీనపరచాలని బిజెపి భావిస్తుంది. ఈ అంశాన్ని గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారు.. ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం





**జ్యోతి నగర్ , డిసెంబర్ 24: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం ఎన్టిపిసి పట్టణంలోని యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలలో మంగళవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ప్రమీల గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని గీసి వివిధ రకాల గణిత పరికరాలతో సమస్యలను ఎలా పరిష్కరించాలో తెలియజేశారు. దీనిలో భాగంగా విద్యార్థులు. గణితానికి సంబంధించిన వివిధ రకాల చార్టులతో చక్కగా వివరించారు సులువుపైన పద్ధతిలో గణితం ఇలా నేర్చుకోవాలి అనే విషయాన్ని విద్యార్థులు యాక్టివిటీతో చక్కగా ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణిత దినోత్సవం జరుపుకుంటామని, మన నిజ జీవితంలో గణితం ఎంతగానో ఉపయోగపడుతుందని. అందుకనే ప్రతి ఒక్కరు గణితంపై మక్కువ చూపించి గణితాన్ని ఇష్టంగా నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఘనత ఉపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో గణితం ప్రాముఖ్యమైనదని అందరూ గణితం నేర్చుకోవాలని శ్రీనివాస రామానుజన్ పేద కుటుంబంలో పుట్టి అతి చిన్న వయసులోనే గణిత మేధావి వర్గంలో చేరి గణితశాస్త్ర పితామహుడుగా ఎదిగాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బేబీ రాణి, శ్రీనివాస్, పద్మ, ప్రశాంతి, సరస్వతి, రంజిత, సాదిక్ పాషా, అనిత, ప్రమీల తోపాటు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి!

**కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని సిఐటియు డిమాండ్!**




**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ లోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం అక్కపాక శంకర్ అధ్యక్షతన సిఐటియు ఎన్టిపిసీ-రామగుండం ఏరియా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి పునర్ నిర్మిస్తూ కేవలం ఐఎన్టియుసి, ఎఐటియుసి సంఘాలకు మాత్రమే కమిటీ సభ్యులుగా తీసుకొని, మిగతా కార్మిక సంఘాలకు ఎలాంటి ప్రాతినిధ్యం కలిగించకపోవడం శోచనీయం. రాష్ట్రవ్యాప్తంగా అనేక పరిశ్రమలలో కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తూ, కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సిఐటియుని మండలిలోకి తీసుకోకపోవడం సరైంది కాదని, అన్ని కార్మిక సంఘాలకు కనీస వేతనాల సలహా మండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గత టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలను 18000 చేస్తూ జీవో 22ను విడుదల చేసింది.కానీ గెజిట్ చేయకుండా వదిలేసింది. తాము అధికారంలోకి వస్తే కనీస వేతనాలు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ కనీస వేతనాలు పెంచకపోవడం బాధాకరం. కావున వెంటనే కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచి జీవో విడుదల చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఎన్టిపిసి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ తుంగపిండి మల్లేష్, కమిటీ సభ్యులు ఈ భూమయ్య, అక్కపాక శంకర్, ఎం సాంబయ్య, టి రవీందర్, వై సంపత్, చంద్రయ్య, లక్ష్మయ్య గారలు పాల్గొన్నారు.

## జమియాతే ఉల్మహే హింద్.."సభను విజయవంతం చేయాలి"..!

**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 24 /అక్షరం న్యూస్**

సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, హదునూర్ గ్రామంలో ఈ నెల 29, ఆదివారం జరగనున్న.. 'జిమియాతే ఉల్మహే హింద్' కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని "ఉల్మహే హింద్" శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని జమియాతే ముఖ్య శ్రేణులు మీరు మక్సుద్ అలీ సాబ్, మమ్మద్ మౌలానా జమీర్, మహమ్మద్ ఆసిఫ్, బషీర్ ఖాన్ సాబ్ లు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని హద్నూర్ గ్రామంలో మధ్యాహ్నం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 29, ఆదివారం గ్రామంలోని మజీద్ ప్రార్థన ఆలయ ఆవరణలో జరగనున్న 'ఉల్మాహే హింద్" కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆథార్, మమ్మద్ యూసుఫ్, అబు బాకర్, ఖలీం, సలీముద్దీన్, షబ్బీర్ ఖాన్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 24/ అక్షరం న్యూస్:**

క్రిస్మస్ వేడుకలు సమాజ ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడతాయని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని రామకృష్ణారెడ్డి నివాసంలో నిర్వహించిన వేడుకల్లో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ ఉత్సవాలను క్రైస్తవ సోదరులు ఘనంగా శాంతి పూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ప్రభుత్వం సైతం ఈ మేరకు ఉత్సవాలను చేపడుతుందని, ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విశ్వ భారతి విద్యాసంస్థలు అయినటువంటి నవోదయ హై స్కూల్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ , విశ్వభారతి హై స్కూల్ లలో ముందస్తుగా మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని చాలామంది విద్యార్థులు శాంతా క్లాస్ వేషధారణలో పాల్గొన్నారు.ఏసుక్రీస్తు యొక్క పుట్టుకను మరియు వారి జీవన శైలిని నాటిక ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టుగా చూపెట్టారు మరియు క్రైస్తవులకు సంబంధించినటువంటి పాటలతో, డ్యాన్సులతో చిన్నారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు...ఈ కార్యక్రమంలో విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలను జరుపుకోవడం మా పాఠశాల ప్రత్యేకత అని.....మరియు క్రైస్తవులకు సంబంధించిన అతి పెద్ద పండుగ అయినటువంటి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు ముందస్తుగా విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, మరియు తల్లిదండ్రులకుచెప్పారు...ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బంగారం తిరుపతి గౌడ్, నోయల్ జోసఫ్ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ ఇన్ చార్జెస్ మధుకర్ జగన్ ఆశాలత శైలజ స్వప్న కుమారి సునీత పాల్గొన్నారు....ప్రతి సంవత్సరం అన్ని పండుగలతో పాటు క్రైస్తవులకు సంబంధించిన అతి పెద్ద పండుగ మరియు ఏకైక పండుగ అయినటువంటి క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని మరియు మా విద్యార్థిని విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొంటున్నారని పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు...అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి పాఠశాలలోని క్రైస్తవ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు.




## సీసీ కెమెరాలు సమాజ శ్రేయస్సు ప్రధాన సాధకం - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 24/ అక్షరం న్యూస్:**

సీసీ కెమెరాలు సమాజ శ్రేయస్సుకు ప్రధాన పరికరంగా పనిచేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.3.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నిత్యం ఈ సీసీ కెమెరాల నిఘాలో ఉండడం వల్ల నేరాలు అదుపులోకి వస్తాయని అన్నారు. కార్యాలయాలు, వీధులలో కాకుండా ప్రతి ఇంట్లోనూ వ్యక్తిగతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరమని అన్నారు. నేరాల నియంత్రణలో ఈ సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి, శ్రీనివాస్, నాయకులు ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, శేఖర్, కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి ఉదారత



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఈనెల 11వ తేదీన స్థానిక రెండవ డివిజన్ సిక్కువాడ నందు షార్ట్ సర్క్యూట్తో దహనమైన ఇంటికి సంబంధించి (విజయలక్ష్మి ఇల్లు) మంగళవారం ఎన్టిపిసి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావి కంటి అంజయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందజేసి ఒక నెల గ్రాసం కింద కిరాణం సామాను మరియు రెండు బెడ్ షీట్లు మూడు రగ్గులు మూడు టవల్లు వారికి అందజేశారు. వారి కుమారుడు తొమ్మిదో తరగతి నందు జడ్పీ స్కూల్ నందు చదువుతున్నాడు. ఆ అబ్బాయి కావలసిన స్కూలుకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మరియు ముందు ముందు అతని ఎడ్యుకేషన్ సంబంధించి ఏదైనా అత్యవసరమున్నచో తప్పకుండా అతని ముందుకు తీసుకు వెళ్ళుటకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని అధ్యక్షులు రావికంటి అంజయ్య తెలియజేసినారు. ఈ సందర్భంగా సాయిని రమేష్ టీచర్ గారు 500 రూపాయలు ఆర్థిక సాయం మరియు అబ్బాయికి కావలసిన వస్తువులు సమకూర్చగలను అని చెప్పడం జరిగినది. మరియు గంధ రాజమౌళి 500 రూపాయల నగదు మరియు అబ్బాయికి రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు కుట్టించి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.

# ఎన్ఎస్పి కెనాల్ పై బ్రిడ్జిని నిర్మించాలి... సిపిఎం డిమాండ్



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)
కెసిఆర్ టవర్స్ డబుల్ బెడ్రూమ్స్ నుంచి నేరుగా శ్రీ శ్రీ సర్కిల్ వద్ద బైపాస్ రోడ్డు ఎక్కడానికి గతంలో ఉన్న ఎయిర్పోర్టు రోడ్డును ఫార్మేషన్ చేసి ఎన్ఎస్పి కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకుల బృందం స్థానిక ప్రజలతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎర్ర శ్రీకాంత్, వై విక్రం, దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలి పరిధిలో టేకులపల్లి లో గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించింది . అక్కడ దాదాపు 1200 కుటుంబాలు నివాసం ఉంటున్నారు, వాటితోపాటు లక్ష్మీ నగరం కు చెందిన 600 కుటుంబాలు వారందరూ ఆరోగ్య సమస్యలపై గాని ఇతరత్రా అవసరాల కోసం నూతన బ్రిడ్జి నిర్మాణం చేపడితే అక్కడ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది. వారు ఖమ్మం రావాలంటే ఇప్పుడున్న టేకులపల్లి బ్రిడ్జి మీదుగా మాత్రమే వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే టేకులపల్లి, ఖానాపురంలో ఉన్న ప్రజల రాకపోకలకు సరిపోక ఆ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. దానివల్ల ప్రజలు అనేక రకాల అసౌకర్యాలకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయి. ఇప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చిన తర్వాత రద్దీ మరింత పెరిగింది. టేకులపల్లి ప్రాంతంలోడైట్ కాలేజీ, ఐటిఐ కాలేజీ , మహిళా ప్రాంగణం మరియు గురుకుల పాఠశాల తదితర ప్రభుత్వ సంస్థలు ఉండటం వల్ల ఆ సంస్థలో పనిచేసే ఉద్యోగులు, చదువుకునే విద్యార్థులు నిత్యం టేకులపల్లి ఇళ్ళ మధ్యలో ఉన్నటువంటి రహదారి గుండా మాత్రమే ప్రయాణించాల్సి వస్తుంది. ఖానాపురం , టేకులపల్లి మరియు డబల్ బెడ్రూమ్స్ వద్ద ప్రైవేట్ వెంచర్లు కూడా చాలా ఉన్నాయి. ఈ వెంచర్లలో ప్లాట్లు కొనుక్కున్న ప్రజలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో జనావాసాలతో ఆ ప్రాంతం బాగా విస్తరిస్తుంది. పెరిగిన జనాభా కనుగుణంగా ప్రత్యామ్నాయ రహదారి లేకపోవడం వల్ల ఇక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల గతంలో ఎయిర్పోర్ట్ కోసం తీసిన 60 అడుగుల రోడ్డును పునరుద్ధరించి డబుల్ బెడ్ రూమ్స్ నుండి నేరుగా శ్రీశ్రీ సర్కిల్ బైపాస్ రోడ్డు కి ఎక్కే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలి. అలాగే మధ్యలో ఉన్న ఎన్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం జరిగితే ప్రజలు నూతన కలెక్టరేట్ కు వెళ్లడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు.రోడ్డు ఫార్మేషన్ చేసి బ్రిడ్జి నిర్మించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, ఎస్ కె మీరా, హవేలీ కమిటీ నాయకులు పోతురాజు వెంకటి, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య, పి నాగమణి, కుర్రి వెంకటస్వామి, వంగూరి రామ, గాలి అంజయ్య, జట్ల ఆనందరావు, దంతాల నరసింహారావు, తిప్పర్తి నరసింహారావు, డివిజన్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్, ఎస్కె నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, వజినేపల్లి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు చింతల రమేష్, నాయకులు వేదగిరి మురహరి ,నల్లమల సత్యనారాయణ, బోడిపూడి వీరభద్రం, శివకృష్ణ, ఎస్కే హిమాం, ఏఎం రెడ్డి , వాసు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలి...

## శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్.





మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 24.
క్రీస్తు బోధనలను పాటించి ప్రజలు ప్రశాంత జీవనం సాగించాలని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ తెలిపారు. సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని సోమవారం రాత్రి పురపాలక సంఘ పరిధిలోని 24 వార్డ్ ఇంద్ర నగర్ కాలనీలోని షారోన్ చర్చి లో %జజూజ% కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ ను శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ కట్ చేసి ఆనందంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సమాజరుగ్మతలను పార దోలడానికి ఏసుక్రీస్తు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు.క్రిస్మస్ పండుగ వేడకులను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు,మతాలను గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.మానవాళి ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని కోరారు.సమాజంలో చెడును నిర్మూలించే విధంగా తమ వంతుగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలని కోరారు. ఈ వేడుకల్లో పురపాలక సంఘ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డివిజన్ రివ్యూ అధికారి కృష్ణవేణి, తహశీల్దార్ భగవాన్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్, స్థానిక సంఘ కాపరి సంపత్, సి సి ఓ సి నిర్వాహకులు జన్ను మహేందర్, తిప్పర్తి శ్రీధర్, వార్డ్ నాయకులు సల్వది దిలీప్,కొత్త ఇంద్రారెడ్డి,మధరబోయిన యాకన్న ఆకుల నాగరాజు,బండి.వెంకన్న,సురేష్, స్వాతిక్,విజయ్,గణేష్,రాము,శ్రీను, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మినిమం టైం స్కేల్ వర్తింపు చేయాలి...

### డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరెల్లి శ్రీను

### తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాష్ట్ర డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో వినతి..

### సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం





ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 24 అక్షరంన్యూస్
గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకులుగా పని చేస్తున్న వారికి "మినిమం టైం స్కేల్" వర్తింపచేయాలని ఖమ్మం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరెల్లి శ్రీను కోరారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల బృందం కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా ఈ వ్యవస్థలో పనిచేస్తున్నామని, గంటల ప్రాతిపదికన వేతనాలు చెల్లించటం వల్ల తాము తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని, దీనివల్ల అప్పులు పాలవుతున్నామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిరక్షణలో అతిధి అధ్యాపకులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. కళాశాలల అడ్మిషన్స్ పెంచటంలో, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాదించటంలో, విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడంలో చేస్తున్న మా కృషికి ప్రభుత్వం ఆదరించాలని కోరారు. ఎన్నికలకు ముందు హనుమకొండ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి రాగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న వారందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపు చేసి నెలకు 50,000 జీతంతో పాటు ఎటువంటి షరతులు లేకుండా ప్రతి సంవత్సరం ఉద్యోగాలలో కొనసాగిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. తమకి ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముసుగు రాజీరెడ్డి, కొమ్ము జల్ అభిజిత్ దేవ్, జెల్లా రాంప్రసాద్, ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ కొమ్ము నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మినేని వీరన్న, కోశాధికారి వనం పుల్లారావు, జిల్లా సీనియర్ అధ్యాపక సభ్యులు దుర్గ భవాని చౌదరి, రోహిణి, అప్పారావు, శ్రీనివాసరావు, ఉపేందర్, షాహీన్, మహబూబ్ బకాష్, స్వప్న, సావిత్రి, బబ్లూ, లక్ష్మణ్, వినోద, శ్రీజ, శ్రీను, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు ఉషా పావని, శేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన పోరాటానికి అండగా ఉంటాం




న్యాయమైన పోరాటానికి అండగా ఉంటామని ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర సమ్మె మంగళవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్నటువంటి నిరోధిక సమ్మెకు మద్దతుగా వచ్చినటువంటి ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ సంగం ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పోరాటం న్యాయమైంది ధర్మమయింది మీరు అనుకున్నటువంటి రెగ్యులేషన్ సాధించేవరకు మీ వెంట ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుందని తెలియజేశారు అవసరమైతే సబ్బండ జాతిని సమగ్ర శిక్ష ఉద్యోగుల హక్కుల సాధన కోసం పోరాటం చేయిస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మీరు ఇచ్చినటువంటి మాటకి కట్టుబడి ఉండి ఆడబిడ్డలంతా రోడ్డుమీద పడకుండా వారి జీవితాల్లో వెలుగు నింపే విధంగా అతి త్వరలోనే మంచి నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ నాయకులు అదే విధంగా సమగ్ర శిక్ష వివిధ విభాగాల ఉద్యోగస్తులు తదితరులు ఉన్నారు.

# గిరిబాబు మాతృమూర్తి మృతి పట్ల

## మాజీ ఎంపీ నామ సంతాపం ..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)
వైరా నియోజకవర్గానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లక్ష్మి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలుపుతూ మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ గిరిబాబు కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)
క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు దైవ జనుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప మానవతావాది అని నామ పేర్కొన్నారు. తన ప్రాణ త్యాగం ద్వారా సమాజానికి శాంతి సందేశం ఇచ్చారని, ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గంలోనే పయనించారని ఆయన గుర్తుచేశారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, కరుణ విలువలు ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు. ఏసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని, ఈ క్రిస్మస్ ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాలసిస్ పేషెంట్ కు ఆర్థిక సాయం..




ఖమ్మం/ వైరా డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)
వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్ కట్ల సురేష్ సహకారంతో నాగులు మీరా అనే డయాలసిస్ పేషెంట్ కు నిత్యవసర సరుకులు 5000 రూపాయలు వైరా సాయిబాబా మందిరంలో అందించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు క్లబ్బు కోశాధికారి మరికంటి రాంగోపాల్ క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 24/అక్షరంన్యూస్:
పార్లమెంట్ లోభారత రా జ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలుచేసిన కేంద్ర హెూం మం త్రి అమిత్ షా వెంటనే జాతికి క్షమాపణ చె ప్పాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యేమదన్ మోహన్ డిమాండ్ చేశారు ఏఐసీసీ పిలుపుమేరకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారంఎల్లారెడ్డి పట్టణంలోని అంబే ద్కర్ చౌరస్తావద్ద ప్లాగ్ కార్డులుపట్టుకొనిపార్టీకార్యకర్తలతో కలిసినిరసనవ్యక్తంచేశారు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ భా రత రాజ్యాంగాన్ని ఎన్నో ప్రపంచదేశాలు ఆ దర్శంగా తీసుకుంటాయని అన్నారు అం బేద్కర్ మహెూన్నత వ్యక్తిపై పార్లమెంట్ సా క్షిగా హెూంమంత్రి అమిత్ షా అనుచిత వ్యా ఖ్యలు చేసి దేశ ప్రజల మనోభావాలను దె బ్బతీసేవిధంగా వివరించాడని ఆవేదన వ్య క్తం చేశారు బడుగు బలహీన వర్గాలు దళి తుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు అంబేద్కర్ రాజ్యాంగంవల్లే ప్ర త్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారుకేంద్రంలో బిజెపి అధికారంలోకి వ చ్చిన తర్వాత అణగారిన వర్గాలపై దాడు లు పెరిగాయని ఆరోపించారుపార్లమెంట్ లో అంబేద్కర్ పైకేంద్రహెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహ రించుకొని క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు తమ నాయకుడు రాహుల్ గాంధీ కూడా అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారని పేర్కొన్నారు ఇప్పటికైనా కేం ద్ర ఆయనపై చర్యలు తీసుకొని మంత్రి ప దవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశా రు కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలకు అన్ని వ ర్గాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేశా రని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సా యిబాబా పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్స్ రజిత వెంక టరామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్ ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది - అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## వీరన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య






**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 24(అక్షరం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జనవరిలో నిర్వహించే వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతర ఏర్పాట్లపై మంగళవారం ఆలయ ఈవో కిషన్ రావు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా వీరభద్ర స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో జాతరకు చేపట్టిన ఏర్పాట్లపై ఆరా తీశారు. ఖాజీపేట్ ఏసిపి తిరుమల్ మాట్లాడుతూ జాతరలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు, పార్కింగ్, డ్రోన్ కెమెరాలతో నిత్యం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. జాతరలో నెలకొల్పే వేలం దుకాణదారుల అడ్రస్, వివరాలు తెలియజేయాలని అన్నారు. విఐపి పాసులు, అభిషేకం టికెట్ల లో జాగ్రత్త వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ శిరీష్ మాట్లాడుతూ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ఏరియా వైజ్ ఇస్తామని, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తామని అన్నారు. ఆలయ పరిసరాల్లో, ఆలయం లోపల, వెలుపల జనరేటర్ లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. విద్యుత్ నిలుపుదల లేకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా తెలంగాణ స్టేట్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయభాను మాట్లాడుతూ జాతరకు వివిధ డిపోల నుండి 40 బస్సులను,60 ట్రిపుల్ గా నడుపనున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి బస్సుల సంఖ్యను పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బస్ స్టాఫ్ లలో మహిళలకు మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను కోరారు. జాతరకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని అన్నారు. ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్ బాబు మాట్లాడుతూ కొత్త కొండకు చేరుకునే వివిధ రహదారులకు ప్యాచ్ వర్క్ లు పూర్తి చేశామని, ఆలయానికి చేరుకునే ప్రధాన రహదారులకు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య మాట్లాడుతూ జాతరలో సరిపడ వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, ఆక్సిజన్ సిలిండర్లను, 108 వాహనాలను అత్యవసరంగా ఉంచుతామన్నారు. ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, జనరల్ సర్జన్, మెడికల్ ఆఫీసర్లను, స్టాఫ్ నర్స్ లను, ఆశా కార్యకర్తలను భక్తులకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉంచామన్నారు. డిపిఓ లక్ష్మీ రమాకాంత్ మాట్లాడుతూ జాతర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడా పారిశుధ్యం లోపించకుండా జాతర పరిసర ప్రాంతాలను మూడు జోన్లుగా, 9 క్లస్టర్లుగా విభజించినట్లు చెప్పారు. ఒక్కో జోన్ ఒక ఎంపీడీవో, ఒక్కో క్లస్టర్ కు ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను నియమించినట్లు తెలిపారు. చెత్త సేకరించడానికి పది ట్రాక్టర్లు, 4 వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి మాట్లాడుతూ బోర్ లు, బావుల నుండి నీటిని ట్యాంకుల్లో నిలువ చేసి భక్తులకు అందిస్తామని, జాతరలో త్రాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారిని మాలతి మాట్లాడుతూ జాతరకు ఎక్కువగా ఎడ్లబండ్లపై వస్తారని, పశువులకు వైద్యం చేసేందుకు వారి సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ పారిశుధ్య పరంగా జాతరలో సేవ చేసే పారిశుధ్య కార్మికులకు జీతాలు రాలేదని, నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తే ఉత్సాహంగా జాతరలో పనులు చేపడతామని అన్నారు. ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రోటోకాల్ విషయంలో అధికారులకు విఐపి దర్శనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

స్థానిక హరిత హోటల్లో విఐపి గదులను కేటాయించాలని కోరారు. చివరగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. అధికారులందరూ మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తించాలని, పాసుల జారీ విషయంలో ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతరకు నిధులు సరిపడా లేకుంటే,తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాతర పరిసరాల్లో ఉండే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## ఆర్థిక సహాయం అందించిన హ్యాపీ గ్రూప్ ఆఫ్ సేవా ఫౌండేషన్ చైర్మన్ క్రాంతి కుమార్





**కొడకండ్ల,డిసెంబర్24(అక్షరం న్యూస్ ):** కొడకండ్ల మండల కేంద్రంలో గులాం గౌస్ (హోం గార్డ్ ) గుండెపోటుతో కొన్ని రోజుల క్రితం మరణించగా ఆయన ఇద్దరు కూతుర్లు దీర్ఘకాళిక వ్యాధులతో బాధ పడుతూ వారికి నెలకు సుమారు 20వేల రూపాయలు హాస్పిటల్ ఖర్చు అవుతున్న దృష్ట్యా కొడకండ్ల బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి. అసిఫ్ హ్యాపీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ టి.క్రాంతికుమార్ కి తెలియజేయగా వెంటనే స్పందించి వారి హ్యాపీ సేవ ఫౌండేషన్ నుండి మంగళవారం రోజున 20వేల రూపాయల నగదును అందించి ప్రతి నెలా ఆరోగ్య నిమిత్తం సహాయం చేస్తానని పెద్ద మనస్సు తో వారు తెలియజేసారన్నారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు క్రాంతికుమార్ కి ధన్యవాదములు తెలిపారు.

## యేసుక్రీస్తు మానవాళి సంరక్షణకు జన్మి%శీ%చాడు మున్సిపల్ చైర్ పర్సన్

### - ట్రినిటీ పాఠశాలలో విద్యార్థులతో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ట్రినిటి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులందరు క్రిస్మమస్ తాత దేవధూతల వేషధారణలో పాఠశాలకు హాజరయ్యారు క్రిస్మస్ పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా పలువురిని అలకరించడ%శీ% జరిగింది యేసుక్రీస్తు జననం గురించి నాటకం ప్రదర్శించారు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈకార్యక్రమానికి ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసరి ప్రశాంత్ మమతారెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి సంరక్షణకు జన్మి%శీ%చాడని ఆయన పుట్టుకను గురించి విశేషాలు తెలిపారు అన్నిమతాలకు సంబంధించిన పండుగలను పాఠశాలలో జరుపుకోవడం వల్ల విద్యార్థులు మత సామరస్యం అలవరచుకొని జాతీయ సమైఖ్యతకు కృషి చేస్తారని తెయజేశారు విద్యార్థుల%శీ%దరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమ%శీ%లో ప్రిన్సిపల్ మరిము ఉపాధ్యాయ బృదం పాల్గొన్నారు

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### కలెక్టర్: ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 24/అక్షరంన్యూస్**

:ఇందిరమ్మ ఇండ్ల సర్వే పార దర్శకంగానిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆ శిష్ సాంగ్వాన్ సిబ్బందినిఆదేశించారు మంగళవారం మండల కేంద్రంలోని మీసాన్ పల్లిగ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆ ర్డిఓమన్నే ప్రభాకర్ తోకలిసి పరిశీలించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఇం డ్లు లేనినిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇండ్లు మంజూరు చేయడానికి సర్వే చేపడుతున్నామని తెలిపారుస్వంతభూమి ఉండి నిరూపేదలైనవారి వివరాలు ఫోటో లు భూముల వివరాలుసేకరించి యాప్ లో పొందుపరుస్తున్నామని తెలిపారు ఇండ్ల కో సం ప్రజాపాలనలో దరఖాస్తుచేసుకున్న వా రి వివరాలను పకడ్బందీగా సేకరించియాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు సర్వే పనులను వేగవంతం చేయాలని రోజుకు క నీసం30నుండి 40 వరకు చేపట్టాలని తెలి పారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్ నా యాబ్ తహసీల్దార్ చరణ్ సింగ్ ఇంచార్జ్ ఎంపీడీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పొన్న వైష్ణవి



**జఫర్ గడ్,డిసెంబర్24, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ లో ఈ నెల 26వ తేది నుండి 29 వరకు ముంబైలో జరిగే జాతీయ స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కు చెందిన పొన్న వైష్ణవి పాల్గొనడం జరుగుతుంది అని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వీవీ రమణ తెలిపారు.పొన్న వైష్ణవి ఖాజీపేటలోని మెలుగా పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది.ఈ సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 24 అక్షరం న్యూస్బీ**

ట్రినిటీ ఉన్నత పాఠశాల కాసులపల్లి లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి ఏసుప్రభు యొక్క బోధనలు, ప్రభు యొక్క జీవితా జీవిత సత్యాలు మార్గాలు వివరించి ప్రభువు అందరిని ఆశీర్వదించి సమాధానం విజ్ఞానాన్ని సన్మార్గణాన్ని ప్రసాదించాలని క్రిస్మస్ ముందస్తు శుభాకాంక్షలు విద్యార్థులకు పోషకులకు తెలియజేశారు. కార్యక్రమంలో పి సువార్త, డి బాపు, రామస్వామి, అవినాష్, బృందా గీతాలు, ప్రార్థన గీతాలుగీతాల పాడి అందరిని భక్తి పారవశ్యంలో, బోధనలతో ముంచేశారు,ఇన్చార్జ్ భూదేవి,ఉపాధ్యాయులు మీ సమ్మయ్య,ఎం గీతా,బి మంగ, సౌందర్యలు. పాల్గొనగా విద్యార్థులు క్రిస్మస్ తాత, యూదుల రాజు, యాదవుల వేషధారణలతో ప్రిన్సి, మరియా. శాంతా క్రేజీ, వేషాలతో విద్యార్థులకు చాక్లెట్లు మిఠాయిలు పంచి అందరికీ శు భాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కడప బాపురెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మత అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుంది

### ..ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందస్తు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా క్రిస్టియన్ సోదరులు గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావుకి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న చర్చిల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రత్యేకంగా తీసుకుంటామని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మరియు పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు



**హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 24(అక్షరం న్యూస్ )**

అక్కన్నపేట మండలం అంతకపేట శివారులో జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలను ఎస్జిఎఫ్ మండల ఇన్చార్జ్ జంగపల్లి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎస్సై విజయ్ భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. సైక్లింగ్ లో విద్యార్థులు మండల స్థాయిలో కాకుండా దేశ స్థాయిలో కూడా మంచి గుర్తింపు సాధించాలని కోరారు. అనంతరం గెలుపొందిన వారికి జంగపెల్లి మల్లయ్య స్మారకార్థం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సుజాత, ఫిజికల్ డైరెక్టర్ కాటం శ్రీనివాస్, సైక్లింగ్ కోచ్ సంజీవ్, తెలంగాణ పిఆర్టియు డిస్ట్రిక్ట్ అసోసియేట్ ప్రెసిడెంట్ యామ రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంద్రాల దాము, హుస్నాబాద్ యూత్ అధ్యక్షులు పోచవేణి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు తెలుపడానికి సమయం ఇవ్వాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 24**

దివ్యాంగుల సమస్యలు తెలపడానికి సమయం ఇవ్వాలని దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు బర్రె బాలకృష్ణ కోరారు. మంగళవారం దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిడబ్ల్యూ మేడం ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు . అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి మాసం సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యలు అనేకం ఉన్నాయని, వాడి పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారులు చొరవ చూపాలని కోరారు. మేడం ను కలిసిన వారిలో దివ్యాంగుల జిల్లా కార్యదర్శి రడం గౌరమ్మ, సరిత, సుధాకర్, ఆర్ సారయ్య, ఎం నరేష్, పి ఉపేందర్, పి నాగరాజు, ఎన్ మణమ్మ, ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.


# పెద్ద ఆఫీసు స్థలాలకు హైదరాబాద్‌లో అధిక గిరాకీ



అతి పెద్ద ఆఫీసు స్థలాలకు హైదరాబాద్‌లో గిరాకీ పెరిగిపోతోంది. చిన్న స్థలాల కంటే పెద్ద ఆఫీసు స్థలానికి వినియోగదార్లు అధికంగా ఉన్నట్లు స్థిరాస్తి సేవల సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా వెల్లడించింది.ఒక లక్ష చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వాటిని పెద్ద ఆఫీసు స్థలాలుగా పరిగణిస్తున్నారు. ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో హైదరాబాద్‌లో నమోదైన ఆఫీసు స్థలానికి సంబంధించిన లీజు లావాదేవీల్లో పెద్ద ఆఫీసు స్థలాల వాటా 61 శాతం ఉన్నట్లు వెల్లడించింది. అంతేగాక క్రితం ఏడాది ప్రథమార్థంతో పోలిస్తే ఈ ఏడాది జనవరి-జూన్ మధ్య కాలంలో పెద్ద ఆఫీసు స్థలాలకు 109 శాతం అధిక గిరాకీ కనిపించినట్లు పేర్కొంది.ఈ ఏడాది ప్రథమార్థంలో హైదరాబాద్‌లో 50 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం లీజు లావాదేవీలు నమోదయ్యాయి. దీనికి ప్రధాన కారణం జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) విభాగం నుంచి అధిక డిమాండ్ రావడమే. అంతేగాక ఫ్లెక్సిబుల్ ఆఫీసు స్థలం వినియోగదార్ల విభాగం నుంచీ కొంత గిరాకీ కనిపించింది. అదే సమయంలో మధ్య స్థాయి ఆఫీసు స్థలాల (50,000 చదరపు అడుగుల నుంచి 1,00,000 చదరపు అడుగుల మధ్య ఉండే ఆఫీసు స్థలం) విభాగంలోనూ డిమాండ్ అధికంగా ఉంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో 50,000 చదరపు అడుగుల కంటే తక్కువ విస్తీర్ణం కల ఆఫీసు స్థలం విభాగం లావాదేవీలు 13 శాతంగా ఉన్నాయి. వ్యాపార కార్యకలాపాలకు హైదరాబాద్ కేంద్ర స్థానంగా ఎదుగుతున్నట్లు, అందుకే ఆఫీసు స్థలానికి గిరాకీ పెరుగుతున్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నేషనల్ డైరెక్టర్ జోసెఫ్ తిలక్ అన్నారు. మానవ వనరుల లభ్యత, మౌలిక సదుపాయాలు, మంచి జీవన ప్రమాణాలు దీనికి కారణమని పేర్కొన్నారు. ఐటీ రంగం కొంత మెరుగ్గా ఉండటమూ దీనికి కారణమన్నారు.




## ఫ్లాట్‌గా మొదలైన దేశీయ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ దేశీయ మార్కెట్ సూచీలు అప్రమత్తత పాటిస్తున్నాయి.మరోవైపు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు సవరించే అవకాశం ఉందన్న అంచనాలతో మార్కెట్లు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 43 పాయింట్లు కుంగి 83,035 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 12 పాయింట్లు తగ్గి 25,405 వద్ద ట్రేడవుతోంది.సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫీ, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, ఎస్‌బీఐ, పవర్‌గ్రిడ్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి.అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.40 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,602 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా ముగిశాయి. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా మిశ్రమంగా ఉన్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.783 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. అదే సమయంలో దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.874 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్.. స్మార్ట్‌ఫోన్లపై ఆఫర్లు ఇవిగో




ప్రముఖ ఇ- కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ ఏటా నిర్వహించే 'బిగ్ బిలియన్ డేస్' సెప్టెంబర్ 27వ తేదీ నుంచి మొదలుకానుంది.ఫ్లిప్‌కార్ట్ ప్లస్ మెంబర్లకు ఒక రోజు ముందుగానే అంటే సెప్టెంబర్ 26నే సేల్ అందుబాటులోకి కానుంది. ఈ సేల్‌లో భాగంగా స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, గృహోపకరణాలపై డిస్కౌంట్లు అందించనుంది. తాజాగా కొన్ని మొబైల్స్‌పై అందిస్తున్న డీల్స్‌ను రివీల్ చేసింది. అందులో గూగుల్ పిక్సెల్8, శాంసంగ్ గెలాక్సీ ఎస్23 స్మార్ట్‌ఫోన్లపై పెద్దఎత్తున రాయితీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.బిగ్ బిలియన్ డేస్‌లో భాగంగా గూగుల్ పిక్సెల్ 8 ఫోన్‌పై డిస్కౌంట్ అందిస్తోంది. ఈ మొబైల్ 8జీబీం 128జీబీ వేరియంట్ ఎమ్మార్పీ రూ.75,999 కాగా.. ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ.40,000 కంటే తక్కువ ధరకే లభించనుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 8జీబీం 128జీబీ వేరియంట్‌నూ రూ.40వేల కంటే తక్కువకే కొనుగోలు చేయొచ్చు. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ బేస్ వేరియంట్ మొబైల్ రూ.30వేల లోపే లభించనుంది. ఇక పోకో ఎక్స్6 ప్రో 5జీ కూడా రూ.20వేల లోపే కొనుగోలు చేయొచ్చు. సీఎంఎఫ్ ఫోన్1, నథింగ్ ఫోన్2ఏ, పోకో ఎం6 ప్లస్, వివో టీ3ఎక్స్, ఇన్ఫినిక్స్ నోట్40 ప్రో.. మొబైల్స్‌ను ఈ సేల్‌లో తక్కువ ధరకే కొనుగోలు చేయొచ్చు.ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డుదారులకు డిస్కౌంట్ అందించనున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ కార్డ్ ద్వారా చేసే ప్రతి కొనుగోలుపై 10శాతం ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ యూపీఐ చెల్లింపులతో రూ.50 తగ్గింపు అందిస్తున్నట్లు కల్పిస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఫ్లిప్‌కార్ట్ పే లేటర్ ద్వారా లక్ష వరకు రుణ సదుపాయం పొందొచ్చని పేర్కొంది. దీంతోపాటు ఫ్లిప్‌కార్ట్- యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుపైనా నో- కాస్ట్ ఈఎంఐ సదుపాయం పొందొచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## కుర్తా డిజైను వెనక్కీ చేరింది

అందమైన పెండెంట్లు చేతిపైన చేరిపోతే... ప్రత్యేక సందర్భాలకు ఎంచుకునే కుర్తాలు ఇంకాస్త వైవిధ్యంగా వచ్చేస్తే... మెళ్లో వేసుకునే గొలుసు జుట్టుకు సింగారమైతే...నలుగురిలో మనమే ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోతాం కదూ... ఆ గుర్తింపును తెచ్చేందుకే ఫ్యాషన్ మాంత్రికులు కొన్ని ప్రయోగాలు చేస్తున్నారిప్పుడు.బ్లవుజుల్ని కుట్టించుకుంటున్నప్పుడు చేతులకు ఫలానా డిజైను ఉండాలనీ.. వీపుభాగంలో టాజిల్స్ పెట్టాలనీ, డోరీ కావాలనీ.. ఎంబ్రాయిడరీవర్క్ చేయాలనీ.. రకరకాలుగా చెప్పేస్తుంటాం కదూ. ఇప్పుడు అదే వర్క్‌ను కుర్తాల వీపు భాగానికీ చేయించుకుంటున్నారు ఫ్యాషన్ ప్రియులు. అంటే - ప్రత్యేక సందర్భాల్లో ఎంచుకునే కుర్తాలకు ముందువైపు ఎంత వర్క్ చేసినా... వెనుకవైపు దాదాపు సాదాగానే వదిలేస్తుంటారు డిజైనర్లు. అలా వదిలేయకుండా ఏదో ఒక వర్క్ చేస్తే... లుక్ అదిరిపోతుందనే ఉద్దేశంతో కుర్తా వీపుభాగంపైన ఇలా ఎంబ్రాయిడరీ వర్క్ చేయించుకుంటున్నారు. అక్కడితోనే ఆగిపోకుండా డోరీలకు బదులుగా రకరకాల టాజిల్స్‌నూ పెట్టించేసుకుంటున్నారు. ఈ కుర్తాలన్నీ అలా డిజైను చేసినవే.పెండెంట్ టాటూలు నచ్చాయా...చిన్నగా ఉండి, రంగురంగుల్లో మెరిసే పెండెంట్లు సాదా చెయిన్లకు మంచి కాంబినేషన్ అవుతాయి కదూ. అలాంటి రంగురంగుల పెండెంట్లే ఇప్పుడు చేతులపైనా చేరిపోతున్నాయి. అదెలాగంటారా... టాటూల్లో కొత్తగా వచ్చేస్తున్న ట్రెండ్‌లో భాగంగా రంగురాళ్లను పోలిన టాటూలను పెండెంట్ రూపంలో శరీరంపైన వేయించుకునేందుకు ఆసక్తి చూపిస్తోంది ఈతరం.'జ్యువెలరీ పెండెంట్ టాటూ'ల పేరుతో పిలుస్తున్న వీటిని చూసినప్పుడు అచ్చంగా రంగురంగుల రాళ్ల పెండెంట్లను శరీరంపైన అలా ఎలా పడిపోకుండా అతికించుకున్నారబ్బా అనేంత సహజంగా కనిపిస్తాయివి. ఆ లుక్‌ను తీసుకొచ్చేందుకు టాటూ ఆర్టిస్టులు కూడా అలాంటి రంగుల్ని ఎంచుకుంటూ వాటికి బంగారు నగిషీలను అద్దుతూ త్రీడీలుక్ తెచ్చేందుకు రెడీ అయిపోతున్నారు.తలకీ ఉన్నాయి చెయిన్లు... పిల్లల జుట్టుకు పెట్టేందుకు హెయిర్‌బ్యాండ్లు ఎప్పటినుంచో అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు కేవలం రంగురంగుల్లోనే వచ్చిన ఆ హెయిర్‌బ్యాండ్లు సైతం ఈతరం మెచ్చేలా మెత్తని వస్త్రంతో, బొమ్మలతో, పూసలతో, చీకట్లో వెలిగే విధంగా.. ఇలా బోలెడన్ని మోడళ్లలో రావడమూ తెలిసిందే. ఇప్పుడు ఆ హెయిర్‌బ్యాండ్‌లనే ఇంకాస్త మార్చి.. ఇదిగో ఇలా పెద్దవాళ్లకోసం తయారుచేస్తున్నారు ఫ్యాషన్ డిజైనర్లు. 'హెడ్‌చెయిన్స్' పేరుతో వస్తున్న వీటికి ఎలాస్టిక్ లేదా హుక్స్ ఉంటాయి. దాంతో ఇవి చూడ్డానికి బ్రేస్‌లెట్‌లా చిన్నసైజు నెక్లెస్‌ల మాదిరిగా కనిపిస్తాయి. వీటిని తలపైన హెయిర్‌బ్యాండ్ తరహాలో పెట్టుకుని హుక్కుల్ని జుట్టుకు తగిలించుకుంటే సరిపోతుంది. ఈ హెడ్‌చెయిన్లలో సాదా డిజైనుతోపాటు.. కుందన్లూ రంగురంగుల రాళ్లూ ముత్యాలూ పొదిగినవీ.. వంటివెన్నో ఉన్నాయి.



## ఒక్క పండు.. వందల లాభాలు..


### -డైలీ పరగడుపున తీసుకుంటే మైండ్ బ్లోయింగ్ అంతే..



దానిమ్మ పండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. దానిమ్మ పండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దానిమ్మలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి.ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.. దానిమ్మపండులోని పాలీఫెనాల్స్ మీ గుండెను, రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు.. వ్యాధుల నుంచి రక్షిస్తాయి. అందుకే.. దానిమ్మపండును పోషకాల పండుగా పేర్కొంటారు. రోజూ ఒక దానిమ్మపండును తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి..పోషకాలు పుష్కలంగా ఉండే దానిమ్మ పండ్లను తినడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్-సి, ఫోలేట్, పొటాషియం అందుతాయి. దానిమ్మలో చర్మాన్ని అందంగా మార్చే గుణాలు కూడా ఉన్నాయి. అయితే.. సాధారణంగా తినడంతో పోలిస్తే.. ఖాళీ కడుపుతో తింటే బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. దానిమ్మ గింజలతోపాటు.. జ్యూస్ కూడా చేసుకుని తాగొచ్చు.. ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఒక దానిమ్మ గింజలను తినడం లేదా జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..దానిమ్మ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:రోజూ ఒక దానిమ్మ పండును ఖాళీ కడుపుతో తింటే శరీరంలో బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఒత్తిడి, వాపు తగ్గుతుంది.దానిమ్మ గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహంలో సహాయపడుతుంది.దానిమ్మలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి హృద్రోగులకు మేలు చేస్తాయి..శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది.రోజూ ఒక దానిమ్మపండు తింటే గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.దానిమ్మ బీపీ సమస్యను కూడా నియం త్రిస్తుంది.దానిమ్మలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ ప్రేగు కదలిక ప్రక్రియలో సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల పేగులు శు భ్రమవుతాయి. ఇది జీర్ణవ్యవస్థలో వాపును తగ్గిస్తుంది.ఖాళీ కడుపుతో తింటే అల్సర్ సమస్య దూరమవుతుంది.దానిమ్మలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి మరియు శరీరంలో మంట నుండి ఉపశమనం కలిగిస్తుంది.పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడే మూలకాలు కూడా దానిమ్మలో ఉన్నాయి.దానిమ్మ విటమిన్ సికి మంచి మూలం. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. డైలీ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మపండు తినడం వల్ల తెల్లరక్తకణాల పెరుగుదల మెరుగుపడుతుంది.దానిమ్మపండులో సన్ టానింగ్ నుండి రక్షించే సమ్మేళనాలు ఉన్నాయి.దానిమ్మపండు తినడం వల్ల మెదడు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.దీనిలోని శోథ నిరోధక లక్షణాలు క్యాన్సర్ లక్షణాలను దూరం చేయడంలో సహాయపడతాయి.నరాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే గుణాలు దానిమ్మలో ఉన్నాయి.. రోజూ తినడం వల్ల మూత్రపిండాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.. ఇది కిడ్నీ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది.



## డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




మద్నూర్ /డిసెంబర్ 24(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం బిచ్కుంద, మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని బిచ్కుంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ తెలిపారు. బిచ్కుంద మరియు మద్నూర్ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి ఖాళీలు ఈ విధంగా ఉన్నాయి. 1) బిచ్కుంద డిగ్రీ కళాశాలలో ఆంగ్లం - 1, అర్థశాస్త్రం -1 ఖాళీలు కలవు. 2) మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు -1, ఆంగ్లం -1, బాటని - 1, జువాలాజీ -1, కేమిస్ట్రీ - 1, సంబంధిత పోస్టులు ఖాళీలు కలవు, సంబంధిత సబ్జెక్టు పి.జి.లో 55%మార్కులు అర్హత కలిగి ఉన్నవారు అర్హులు. నెట్, సెట్,పీహెచ్డీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. విద్య అర్హత పత్రాలు ఈనెల 27వ తారీకు అనగా శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలలోపు బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్పించగలరని తెలిపారు.

## క్రైస్తవ బంధువులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు..

### తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి. విశ్వ మానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం.అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది.శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం.ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుంది. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందంగా వేడుకగా ఈ పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా మరొక్కసారి తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకోరుకుంటున్నారు.

## యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ :- వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ తదతరులు పాల్గోన్నారు.

ఈసమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహిస్తున్న రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..

- రెవెన్యూ లోకి పూర్వ వీఆర్వోలను తీసుకోవడం మా అదృష్టం...
- రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు హర్షం..



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం : రెవెన్యూ చరిత్రలో భూ భారతి ఓ మైలురాయిగా కితాబు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , తదితరుల అండతోనే తాము విజయం సాధించామన్న గరికె ఖమ్మంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించిన వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు గరికె . గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మానసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికి ఉపేంద్ర రావు అన్నారు . మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు , పలువురు రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి యావత్ వీఆర్వోల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు . గత ప్రభుత్వం వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి విడదీయడమే కాకుండా గ్రామస్థాయి రెవిన్యూ రద్దుచేసి వీఆర్వోల భవిష్యత్తును అంధకారంలో నెట్టింది అన్నారు . నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారులు అనేక దఫాలుగా ఆందోళనలు నిరసనలు తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అవినీతిపరులుగా గ్రామ రెవెన్యూ అధికారులను చిత్రీకరించి అవమానులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై కోటి ఆశలతో ఉన్న వీఆర్వోలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు మిగతా మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , రాష్ట్ర సీసీఎల్ఏ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ , తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ , తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల చైర్మన్, రెవెన్యూ ఎక్స్‌పర్ట్ , డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చిరెడ్డి , కృషి ఫలితంగా మరియు డిప్యూటీ కలెక్టర్ సంఘం తెలంగాణ తాసిల్దారుల సంఘం కృషి ఫలితంగా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో సమస్త విఆర్ఓ లకు ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడానికి కృషి చేసిన వారికి ప్రతి ఒక్కరికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరపున గరిక ఉపేంద్రరావు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు .రెవెన్యూ చరిత్రలో భారతి చట్టం 2024 ఒక వరం . గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో పాటు ఈ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతుల భూ సమస్యలు స్థానికంగా వేగవంతంగా న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారం చేసే విధంగా చట్టంలో రూపకల్పన చేయటం అట్లాగే ఆప్షన్ విధానం మండల డివిజన్ జిల్లా స్థాయిలలో అవకాశం కల్పించడంతోటే దళిత , గిరిజన , సన్న కారు , చిన్న కారు మధ్యతరగతి , రైతులకు ఎంతో వెసులుబాటును కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గరికె ఉపేంద్ర రావు అన్నారు . రీ డిప్లయ్మేంట్ ద్వారా ఇతర ప్రభుత్వ శాఖల్లోకి బలవంతపు సర్దుబాటు ద్వారా అర్ధరాత్రి వేళ లాటరీ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగుల సిసిఏ రూల్స్ , ఫండమెంటల్ రూల్స్ కు విరుద్ధంగా తీసుకున్న గత ప్రభుత్వ నిర్ణయం వలన వీఆర్ఓ లందరూ పూర్వపు సర్వీసులు పూర్తిగా కోల్పోయారు . పే ప్రొటెక్షన్ కోల్పోయారు , పదోన్నతులు కోల్పోయారు , డి గ్రేట్ చేయబడి అటెండర్లుగా , కామాటిగా , వంట కుక్కు , స్వీపర్లుగా , మహిళా జీపు డ్రైవర్‌గా , వార్డు అధికారిగా ఇలా అవమానింపబడి సమాజంలో మానవ హక్కులు కోల్పోయామని అన్నారు . ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఆందోళనలకు గురికావడమే కాకుండా జిసిసి లో పనిచేస్తున్న వారికి నేటికీ నెల వారి వేతనాలు రాక మనోవేదనతో ఆర్థిక భారం తట్టుకోలేక ఇద్దరు విఆర్వోలు అకాల మరణం చెందటం చింతించదగిన అంశంగా భావిస్తున్నామని వారు తెలిపారు . గత ప్రభుత్వం నిరంకుశ విధానాల వలన మాకు జరిగిన నష్టాన్ని నేటి ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కి గౌరవ రెవెన్యూ మినిస్టర్ కి ఉప ముఖ్యమంత్రి కి అనేక దఫాలుగా సంఘం ఆధ్వర్యంలో మెమొరాండాలు సమర్పించి మా సమస్యల పరిష్కారానికి నివేదించుట మూలంగా మా సమస్యలను సానుకూలంగా తీసుకొని మాకు నేడు గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలోకి రావడానికి ఆప్షన్ పద్ధతి ద్వారా మమ్మల్ని తీసుకోవడం హర్షించదగిన పరిణామం అన్నారు . నేటి ఆప్షన్ లో గత సర్వీస్ యొక్క పరిస్థితిని ప్రమోషన్ విధానాన్ని ఆప్షన్ ఫామ్ లో పొందుపరచలేదనే అంశం అనేది కొంత ఆందోళన కలిగిస్తున్నది . తప్పకుండా నేటి ప్రభుత్వం వీఆర్వోల న్యాయమైన గత సర్వీసును పరిగణలోకి తీసుకొని కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని ముఖ్యమంత్రి ని రెవిన్యూ శాఖ మంత్రిని కోరారు . విలేకరుల సమావేశంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చీమల నాగేంద్రబాబు , బంక కృష్ణ , షేక్ జానీ మియా , వజ్జ రామారావు , చర్ల శ్రీనివాస్ , ధరావత్ భాస్కర్ , కిషోర్ , నెల్లూరు లవన్ కుమార్ , బంక భాస్కర్ , శ్రీ వాణి , మల్లీశ్వరి , వాంకుడోత్ వెంకన్న , వస్త్రం ధన్నూరి బాలరాజు , చిట్టి మల్ల నాగేశ్వరరావు , షేక్ నాగుల మీరా మరియు వందమంది పూర్వ విఆర్వోలు పాల్గొన్నారు .

# గ్రామ అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి...





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రఘునాధపాలెం మండలంలో పలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంగళవారం మంత్రి, రఘునాధపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచించారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నారు.కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ డిసెంబర్ 24/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేటమండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ బిజెపిపార్టీలకుచెందిన నాయకులు కార్యకర్తలు మంగళవారం ఎల్లారెడ్డి ఎ మ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ఎమ్మెల్యే వారికి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు మంగళవారం ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలోపార్టీలో చేరినవారునాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ మాజీ సర్పంచ్ కే నర్సాగౌడ్ కె మల్లయ్య కే శ్రీనివాస్ గౌడ్ కెబాబు చీనూర్ మా జీ ఏఎంసి డైరెక్టర్ నారా గౌడ్ ఆంజనేయు లు నిఖిల్ ధనుష్ వెంకటేష్ లింగంపల్లి మా జీ సర్పంచ్ కిష్టయ్య ఆత్మకూర్ గ్రామనా యకులు బి యోహాన్ అంతయ్య సంగమే శ్వర్ సాయిలు బజుగం చెరువు తండా పి ఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్ తుల్జా నా యక్ రామచంద్ర బాబు, ఎర్రారం నాయకు లు కిష్టయ్య శివాజీ కాంతం దుర్గయ్య మో హన్ రాజు వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీల కు చెందిన 150 మంది నాయకులు కాంగ్రె స్ పార్టీలో చేరారు



ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలి....






**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మంగళవారం అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లాకు కేటాయించిన సి.ఎస్.సి. వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, ఈ మొబిలిటీ, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు,
పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు వంటివి ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలు పడుతుందని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామిక వేత్తలచే 5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ- సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందాలనే ప్రధానమంత్రి ఆశయాన్ని సి.ఎస్.సి. నిజం చేస్తుందని అన్నారు.

డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా 10 జిల్లాలలోనీ 4740 గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాను దీనికి ఎంపిక చేశారని, ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేయడం, కార్యక్రమాల కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈ.డి.ఎం. దుర్గా ప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు తెలిపారు.

# రైతుల పంటల్ని దోచుకునేందుకే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం..





- రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వ కుట్ర..
- పంటల మద్దతు ధర, రైతాంగ హక్కులకై జరిగే ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలి..
- రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్లో నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీ పత్రాల దగ్ధం..
- రైతు నాయకులు తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి..
- 29 రోజుల నుంచి నిరాహారదీక్ష లో ఉన్న రైతు నేత జగత్ సింగ్ దాలైవాల ప్రాణాలు కాపాడాలి..
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం/వైరా డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

వైరా :- రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.


ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను అమలు చేయమని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో దొడ్డిదారిన అవే నల్ల చట్టాల అమలుకు పూనుకుంటున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానమని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు వ్యాపారులకు మార్కెట్ వ్యవస్థను అప్పగించడమే వారి ఉద్దేశమని తద్వారా ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను నీరుగార్చి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అప్పనంగా దోచుకోవడానికి వీలు కల్పించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. చావు తప్పి కళ్ళు లొట్టబోయిన రీతిన ప్రజలు తీర్పునిచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం తమ విధానాలను మార్చుకోకపోగా మరింత పదును పెట్టి దేశ వ్యవసాయాన్ని, రైతులను సంక్షోభంలోకి నెట్టే విధానాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్నదని కనీస మద్దతు ధర చట్టానికి హామీ ఇచ్చి నేటికీ అమలుకు పూనుకోకపోవడం సిగ్గుచేటని ఈ తరుణంలో గత చారిత్రాత్మక రైతాంగ ఉద్యమ బాటలో ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమం ప్రారంభమైందని అట్టి రైతాంగ ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ రైతు ఉద్యమకారులను అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లోకి పంపారని ఎస్కేయం జాతీయ నాయకుడు జగత్ సింగ్ దలైవాల 29 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కనీసం రైతు సంఘాలతో చర్చలు జరపాలనే స్పృహ కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలకి స్వస్తి పలికి రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేసి ఉత్పత్తి ఖర్చులను తగ్గించి దేశాన్ని కాపాడాలని లేకపోతే రైతాంగ ఉద్యమం క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. వెంటనే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, పంజాబీ సరిహద్దుల్లో రైతుల పోరాటంపై అనిచివేతను ఆపాలని, గ్రేటర్ నోయిడా జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని, రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం


వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు , జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రైతు సంఘం నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు , పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, మాదపాటి మల్లిఖార్జున్, మల్లెంపాటి ప్రసాద్, వడ్లమూడి మధు, నూకల వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు, మహేష్ ,తేజవత్ సీతారాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# జాతరకు ముస్తాబవుతున్న కొత్తకొండ

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 24(అక్షరం న్యూస్):



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయం జాతరకు ముస్తాబవుతుంది. ప్రతి ఏటా సంక్రాంతికి మూడు రోజులపాటు జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి.వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి వీరన్నను దర్శించుకుంటారు. జాతర సమయం దగ్గర పడుతుండడంతో అధికారులు పలు అభివృద్ధి పనులను, రంగుల పనులను పూర్తి చేస్తున్నారు. స్వామివారి కళ్యాణ మండపానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. కోనేరు శుభ్రం చేయడం, క్యూలైన్లను



ఏర్పాటు చేయడం తదితర పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాగా మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు.

## వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 24 :

ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని.. క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయ నిస్తూ, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని కోరారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పర్యటించిన ..డిప్యూటీ సీఎం

ఖమ్మం/ వైరా డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. స్వగ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరిశీలించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులతో మాట్లాడారు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్డింగ్ నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్తులైన్లను వెంటనే మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీల వెంకట నర్సిరెడ్డి, దొడ్డ పుల్లయ్య, మల్లు రామకృష్ణ, ఏదునూరు సీతారాములు, పొదిలి హరినాథ్, వడ్డే నారాయణ పమ్మి అశోక్, పనితి శీను, పలు శాఖల అధికారులు మండల నాయకులు పాల్గొన్నారు.

## అధికారులకు, అనధికారులకు విలేకరులకు, స్వీట్ బాక్స్ లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య





ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలోని అధికారులకు, అనధికారులకు, విలేకరులకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అందించిన స్వీట్ బాక్స్ లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్సై, మండల పరిషత్, వ్యవసాయ అధికారులకు ఆయన స్వీట్ బాక్స్ లను అందించారు. అదేవిధంగా అనధికారులకు, విలేకరులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్ లాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జివిఆర్, నాయకులు దిరిశాల దాసు రావు, బద్దం కోటిరెడ్డి, తేల్లూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ చీరల పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి..




ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి : మండలంలోని రాయగూడెం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ కు ముస్తాబవుతున్న గ్రామంలోని పలు చర్చిలను సందర్శించారు. కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నంబూరి నరేందర్, కోసూరి రాజాబాబు, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, అరెకట్ల గురవయ్య, తీగ రమణయ్య, బైరు లక్ష్మి నారాయణ, బోయిన గురవయ్య, సీత్యా నాయక్, సూరేపల్లి రవి, భూషయ్య, జంగం లక్ష్మి నారాయణ, అనంతు కాశయ్య, కట్టెకోల నాగార్జున, బాలాజీ, మరికంటి రమేష్, దుర్గ రెడ్డి, ఏటుకూరి చిన్న పుల్లయ్య, ఎనికే జానకి రామయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు**



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 24:

ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని జనగామజిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా సోదర సోదరీమణులకు మారుజోడు రాంబాబు శు భాకాంక్షలు తెలిపారు

## ఘనంగా ముగిసిన హుస్నాబాద్ డివిజన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్...



హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 24(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక ఇండోర్ స్టేడియం లో హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ 9వ వార్షికోత్సవ సందర్భ%శీ%గా హుస్నాబాద్ డివిజన్ స్థాయి అండర్ 19 మరియు అండర్ 15 బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సభ్యులకు, క్రీడాకారులకు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో రాణించి నేషనల్ లెవెల్ లో పాల్గొని హుస్నాబాద్ కి మంచి పేరు తేవాలని, గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న చేతుల మీదుగా బహతులు అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, విద్యార్థులు చిన్నప్పటినుండే ఆటలు ఆడటం వల్ల వారు భవిష్యత్తులో రాణించి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఎదగాలని కోరుతూ, హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వెంకన్నబ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు కేడం లింగమూర్తి, ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి రమణ, 1వ వార్డ్ కౌన్సిలర్ కొంకటి నలినిదేవి, సహాయ సలహాదారులు జంగపల్లి వెంకట నర్సయ్య, కొలుగూరి సత్యనారాయణ మరియు అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థిని సురేఖ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి

**ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 24/అక్షరంన్యాన్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ని గాంధారి మండల కేంద్రం అవుసుల కుం ట తాండకుచెందిన విద్యార్థిని సురేఖ హైద రాబాద్ లోని కోచింగ్ సెంటర్ లోకోచింగ్ తీ సుకుంటూహాస్టల్ గదిలోఉరివేసుకొనిఆత్మ హత్య చేసుకున్న విషయం తెలిసిందే విష యం తెలుసుకున్నఎల్లారెడ్డిమాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంటనే తనఅనుచరుల తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని కు టుంబ సభ్యులను పరామర్శించి వారిలో మనో ధైర్యాన్ని కల్పించారు ఆయన వెంట శ్రవణ్ కుమార్ శ్రీనివాస్ నాయక్ తదితరు లు ఉన్నారు

## క్రిస్మస్ స్వీట్ బాక్సులు పంపిణీ..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో. చర్చిల పాస్టర్లకు. సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య . పంపించిన స్వీట్ బాక్సులు పంపిణీ చేస్తున్న. సండ్ర ముఖ్య అనుచరుడు. బిఆర్ ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు. సంగసాని శ్రీను

## సిఐఎస్ఎఫ్ జవాన్ల విధులకు కొత్త మార్గదర్శకాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశంలోనే అతిపెద్ద భద్రత వ్యవస్థ అయిన సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఉద్యోగ పదవీ కాల సమయంలో కొత్త నియమావలని ప్రవేశపెట్టి సౌలభ్యం కల్పిస్తున్నామని సిఐఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి కిషోర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 1. 9 లక్షల మంది సిఐఎస్ఎఫ్ సిబ్బందితో కొనసాగుతూ అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలతో పెరుగుతున్న ప్రపంచీకరణ భద్రత సవాళ్లను ఎదుర్కొంటూ కొత్త సాంకేతిక నైపుణ్యంతో ముందుకు సాగుతుంది. ,ఇదే క్రమంలో సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఇప్పటివరకు కొనసాగుతున్న ఉద్యోగ నియమాలు సడలింపు చేస్తూ పదవి విరమణ రెండు సంవత్సరాల ముందు సిబ్బంది స్వంత ప్రాంతానికి బదిలీ చేసి అవకాశం అదేవిధంగా సి ఎస్ ఎఫ్ లో మహిళలు అధిక శాతంలో ఉద్యోగాలలో చేరడం వల్ల వారికి 6 సంవత్సరాలు పూర్తయిన వెంటనే ఒకే జంట ఇందులో ఉంటే వారికి ఒకే ప్రాంతంలో పనిచేసే అవకాశం కల్పించే విధంగా సవరించడం జరిగిందని అన్నారు వీటితోపాటు స్పోర్ట్స్ కోటాలో కూడా పలువురికి బదిలీల అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు.

## చర్చీలకు ,పాస్టర్లకు స్వీట్స్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..





ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 24 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని చర్చీలకు, పాస్టర్లకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కేక్, స్వీట్ బాక్స్ లను పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తల్లాడ బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెమ్ వీర మోహన్ రెడ్డి స్వగృహంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని చర్చిలకు, కేకులు స్వీట్ బాక్స్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు , ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, దిరిశాల దాసురావు, గరిడేపల్లి వెంకటేశ్వరరావు, (జివిఆర్), దగ్గుల శ్రీనివాసరెడ్డి, చిన్న అబ్బాయి, కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, ముప్వ మురళీధర్ రావు, బద్దం కోటిరెడ్డి, షేక్ యూసుఫ్, శేఖర్ బాబు, నూతనకల్ మాజీ ఎంపీటీసీ మోహన్, రంగంబంజర మాజీ సర్పంచ్ లింగా, శీలం ముత్తారెడ్డి, సంఘసాని శ్రీను, మేడి యాకోబు, అడ్డంకి వెంకటేశ్వర్లు, రఘు , అశోక్, వంశీ, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల యువజన విభాగం అధ్యక్షులు ఎస్.ఎస్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, మండల పార్టీ యువజన విభాగం కార్యదర్శి కాంపాటి శశి కుమార్, బి.ఆర్.ఎస్ పార్టీ సోసల్ మీడియా విభాగం పమ్మి కృష్ణారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చలపతి రెడ్డి, రామిరెడ్డి, మరియు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం ..ఇద్దరు అరెస్ట్

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రభుత్వం వారు పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని తక్కువ ధరకు కొని వాటిని అధిక ధరలకు అమ్ముకొని లాభపడుతున్న దేవనవేని సమ్మయ్య మరియు రావుల రాజు ను అరెస్టు చేశామని ఎన్టీపీసీ ఎస్సై టి ఉదయ్ కిరణ్ తెలిపారు. మంగళవారం ఉదయం 10:00 గంటల సమయంలో ఎన్టీపీసీ ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు వద్ద నమ్మదగిన సమాచారం మేరకు అదుపులోకి లోకి తీసుకొని నిందితుల వద్దనుండి రూ 7800 విలువగల రెండు క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం, రెండు టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుందామని తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని ఎం ఎల్ ఎస్ పాయింట్ పెద్దపల్లి కి అప్పగించి నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని అన్నారు.

## నార్సింగి మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేస్తాం - నాగపూర్ణ శ్రీనివాస్





రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 24/ అక్షరం న్యూస్: నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులను సమన్వయం చేసుకొని పని చేస్తామని మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆమోదించుకున్నారు. రూ.21.41 కోట్ల అభివృద్ధి పనులకు ఖర్చు చేయడానికి ఆమోదించారు. అందులో భాగంగా సిసి రోడ్ల పనులకు రూ.1.35 కోట్లు, బిటి రోడ్ల పనులకు రూ.0.62 కోట్లు, డ్రైనేజ్ పనులకు రూ.1.4 కోట్లు, కమ్యూనిటీ హాల్ పనులకు రూ.6.65 కోట్లు, వైకుంఠధామాలకు రూ.0.5 కోట్లు, వీధి దీపాలకు రూ.0.7 కోట్లు, ప్రహరీ గోడలకు రూ.0.35 కోట్లు, జంక్షన్ డెవలప్మెంట్ పనులకు రూ.0.5 కోట్లు, సానిటేషన్ పనులకు రూ.1.03 కోట్లు, వాటర్ పైప్ లైన్ పనులకు రూ.4.69 కోట్లు, చెత్త తరలించడానికి రూ.2 కోట్లు, అంచనా వ్యయం రూ.1.62 కోట్లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ప్రజల సమస్యల పరిష్కారాలకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మెన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల విజయ్, కౌన్సిలర్లు, కోఆప్షన్స్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ టి కృష్ణమోహన్ రెడ్డి, కే నరేష్ కుమార్, అధికారులు యోగేష్, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమం లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు.

- ఏసిపి చేతుల మీదుగా ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాల పంపిణీ.
- క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఏ.సి.పి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డిసెంబర్ 25 న క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకుని మంగళవారం రామగుండం తబితా ఆశ్రమం లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ.సి.పి మడత రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, నూతన వస్త్రాలను అందించి తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు సేవా గుణాన్ని, పరోపకారాన్ని పిల్లలు అంతా అలవర్చుకోవాలని , ఏసు క్రీస్తు ఆశయాలను ఆచరణలో పెడుతూ, ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవలు అందించి సమాజ మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం ఏసిపి రమేష్ చేతుల మీదుగా ఆశ్రమం పిల్లలందరికీ నూతన వస్త్రాలు మరియు పిల్లలందరికీ కానుకలు తోపాటు రుచికరమైన భోజనాలు అందించడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి అర్జీ - 1 విటీసీ డిప్యూటి జి.ఎం డానియల్ , రామగుండం ఎస్.ఐ సంధ్య , అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఏఐటియుసి అర్జీ వన్ ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, మారుపల్లి నవీన్ కుమార్, యువజన నాయకుల బొడిగె భరత్, జీదుల సారంగపాణి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి మేదరి శ్రీనివాస్, కాటుకోజుల నరేష్, దుబాయ్ జాన్, మరియు కళాకారిణి రెవెల్లి గీత, తో పాటు కవిత ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్రనాయక్ విమల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ ఏడవ డివిజన్‌లో సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

**- కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 24/ అక్షరం న్యూస్: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్లో ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఎజెండా అని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఏడవ డివిజన్లో పి అండ్ టి కాలనీ 60 ఫీట్ల రోడ్లో స్ట్రీట్ లైట్లను కార్పొరేటర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కనీస మౌలిక సదుపాయాలను ప్రజలకు చేరువ చేయడం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఎవరికీ ఎలాంటి సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలన్నారు. మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అనేక సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నదీం, రాజు, అఫ్జల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మంత్రి పొన్నం పరామర్శ



కరీంనగర్/ చిగురుమామిడి/ డిసెంబర్ 24 (అక్షర న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బుర్ర శివలీల ఇటీవలి కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ బుర్ర శివలీల కుటుంబాన్ని పరామర్శించారు. శివలీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి, ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుర్ర శివలీల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శివలీల సేవలు గ్రామానికి, కాంగ్రెస్ పార్టీకీ చిరస్మరణీయమని మంత్రి పేర్కొన్నారు. మంత్రితో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి,హుస్నాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్,ఎనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎనగందుల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లు పుల్లూరు రాజు,శ్రీమూర్తి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగ పరుశరాములు, కుత్బుద్దీన్,సీనియర్ నాయకులు అందె సురేష్ షాబుద్దీన్,జిల్లెల రమేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం



కరీంనగర్/ చిగురుమామిడి/ డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సందర్శించారు. ఉపాధ్యాయుల సమ్మె కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పాఠశాలలో సగం మంది ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా, విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు అన్ని తరగతులు సజావుగా కొనసాగేలా చూడాలని ఆదేశించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సిలబస్ పూర్తిచేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. సమ్మె చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పాఠశాల ఆహార నాణ్యతను పరిశీలించారు. వంటగది, అందుతున్న భోజనపదార్థాలను స్వయంగా పరీక్షించి నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మునగ, జామ, నిమ్మ వంటి ఉపయోగకర మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, తహసీల్దారు ముద్దసాని రమేష్, ఎంపిడిఓ బాసం మధుసూదన్,ఎంఈఓ వి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎం. డి. షాబుద్దీన్, తాజా మాజా సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ , సుందరగిరి గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, మండల యువ నాయకులు జిల్లెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 27న ఓటీటీలోకి ఆర్ఆర్ఆర్ డాక్యుమెంటరీ




దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్, హాలీవుడ్ బ్యూటీ ఒలివియా కథానాయికలుగా నటించారు. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలై మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.

# సీనియర్లకా.. జూనియర్లకా ..

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికి..?

- ఆశావాహుల ఎదురుచూపు
- ఏ సామాజిక వర్గాన్ని వరించనుందో..!
- గౌడ సామాజిక వర్గానికే నా....!



**కరీంనగర్/ చిగురుమామిడి/డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎవరిని వరించనుందో అని మండల వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అధ్యక్ష పదవిని సీనియర్లకు కేటాయిస్తారో.. లేక జూనియర్లకు కేటాయిస్తారో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా మండల అధ్యక్ష పదవి కోసం జిల్లా నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. అధ్యక్ష పదవిని ఎవరికి కేటాయిస్తే మండలంలో పార్టీ అభ్యున్నతి చెందుతుందోనని గ్రామస్థాయిలో జిల్లా నాయకులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే కేటాయించిన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి, మరియు డైరెక్టర్ల కోసం కొంతమంది సీనియర్ నాయకులు పెదవి విరిచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పదవిని జూనియర్లకు కేటాయిస్తే సీనియర్ల పరిస్థితి ఏంటా అని పలువురు గుసగుసలాడుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధిష్టానం ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అధ్యక్ష పదవిని కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వినికిడి. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని పార్టీ కోసం కష్టపడిన నిఖార్సైన కార్యకర్తకు మండల అధ్యక్ష పదవిని కేటాయించాలని పలువురు కోరుతున్నారు. ప్రధానంగా మూడు గ్రామాలకు చెందిన ముగ్గురు కాంగ్రెస్ నాయకుల పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, అధికారం కోసమే పార్టీలో చేరినట్లు పలువురు సీనియర్ లు వాపోతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి ఆశావాహుల సంఖ్య పెరిగే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. అధిష్టానం ఎవరికి కేటాయిస్తుందో, ఈ సామాజిక వర్గానికి కట్టబెడుతుందో కాస్త వేచి చూడాల్సిందే.

# నెట్టింట ఇనయ సుల్తానా ఆమె ప్రియుడు ఫొటోలు వైరల్

### రోమాంటిక్ ఫొటోలు షేక్ చేసిన ఇనయ




తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి. బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్లు వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి. తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఇనయాతో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నీ డిలీట్ చేసి పారేశాడు. నా లైఫ్, నా ఛాయిస్, నా ప్రాబ్లమ్స్, నా తప్పులు, నా పాఠాలు. మీరు నా గురించి మాట్లాడే ముందు మీ సొంత సమస్యలపై దృష్టిపెట్టండి. నా జీవితం గురించి చెప్పడానికి ఇది నీ కథ కాదు' అంటూ కొటేషన్లు రాస్తుంది ఇనయా. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండింగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హొటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్ధిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు (గౌతమ్) కనిపించడం లేదు..

బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే' అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్. పెళ్లా.. అబబ్బే.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్నపిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి' అని అన్నాడు గౌతమ్. మా రిలేషన్ గురించి చాలామంది కామెంట్లు పెడుతున్నారు. వీళ్లు ఎంత కాలం కలిసి ఉంటారులే అని అంటున్నారు. వాటిని నేను కేర్ చేయను. అయినా మా రొమాంటిక్ ఫొటోలు బాగున్నాయి కదా చూసి ఆనందించాలి.. కానీ ఇలా బ్యాడ్ కామెంట్స్ పెట్టడం ఏంటి?

## ఛాంపియన్స్ ట్రోఫీ-2025 షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం
- కరాచీలో న్యూజిలాండ్ , పాకిస్తాన్‌ల మధ్య మొదటి మ్యాచ్
- మార్చి 9న జరగనున్న ఫైనల్ సమరం



క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. మినీ వరల్డ్ కప్ గా భావించే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం (డిసెంబర్ 24) ప్రకటించింది. ఈ మేరకు ఐసీసీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను రిలీజ్ చేసింది. నిజానికి ఈ టోర్నీ షెడ్యూల్ ఇప్పటికే విడుదలై ఉండాల్సింది. కానీ టోర్నీ నిర్వహణ విషయంలో భారత్, ఆతిథ్య పాకిస్థాన్ మధ్య నెలకొన్న గందరగోళం కారణంగా ఈ షెడ్యూల్ విడుదల కాలేదు. ఎట్టకేలకు ఈ రెండు దేశాల డిమాండ్లను పరిగణలోకి తీసుకున్న ఐసీసీ మంగళవారం టోర్నీ అధికారిక షెడ్యూల్ ను రిలీజ్ చేసింది .ఈ టోర్నీలో ఫైనల్‌తో కలిపి మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 8 జట్లు ఈ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. ఈ 8 జట్లను 4-4 ప్రకారం 2 గ్రూపులుగా విభజించారు. %×జజ% విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ న్యూజిలాండ్, ఆతిథ్య పాకిస్తాన్ జట్ల మధ్య కరాచీ వేదికగా జరుగుతుంది. మార్చి 9న ఫైనల్ జరగనుంది. టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఇక టోర్నీలో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్-పాకిస్థాన్‌ల మధ్య హైవోల్టేజీ మ్యాచ్ జరగనుంది. లీగ్ రౌండ్‌లో చివరి మ్యాచ్‌లో భారత్ మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది.

### ఐసీసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం..

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, గ్రూప్ బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ రోహిత్ సేన ఫైనల్‌కు చేరితే అది కూడా లాహోర్‌లో కాకుండా దుబాయ్‌లో జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు రిజర్వ్ డేని నిర్ణయించారు. మార్చి 9న ఫైనల్ జరగకపోతే మార్చి 10న మ్యాచ్ జరగనుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్ కు రిజర్వ్ డే లేదు. అన్ని ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609